




# కరపత్రం

SINCE 2014

బుధవారం డిసెంబర్ 10 2025 సంపుటి : 2 సంచిక : 66 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4




## రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

» భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు
» ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు
» ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
» సిఎం కార్యాలయం వెల్లడి

## రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్,డిసెంబర్9 :**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్ 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు. వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది. ఆర్సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది. అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు. హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు. గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది.

మిగతాద్ది 2 లో



2లో

## సినీ పరిశ్రమలకు అండదండలు

◆ అన్ని రకాల సౌకర్యాల కల్పనకు సిద్ధం
◆ సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్9 :**
స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు.



2లో..

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

» మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకట
» ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
» స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9:**
మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్‘ నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్ల అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

» మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
» ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్



2లో

## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

◆ అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం
◆ 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
◆ ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
◆ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు




2లో..

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

» రెండ్రోజులు పాటు అట్టహాసంగా సాగిన సదస్సు
» తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల
» సిఎం రేంవత్‌పై ఆనంద్ మహీంద్ర ప ప్రశంసలు
» విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బిఐ గవర్నర్ దువ్వూరి

**హైదరాబాద్,డిసెంబర్9 :**
భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు.



2లో..

## సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

» పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన

**హైదరాబాద్,డిసెంబర్9 :**
నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది.



## కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

■ మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,డిసెంబర్9 :**
మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు.

## ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

## ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

» పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు
» ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో

**న్యూఢిల్లీ,డిసెంబర్9 :**
దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు.



మిగతాది 2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం డిసెంబర్ 10 2025

# రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి

దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది.
గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.
ఆక్వెలాన్నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది.
పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ-స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు.
కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది.
మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి.
తెలంగాణ,యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు. బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు.
సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది.
సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు.
÷-రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకీ హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాల్గి÷యెర్2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు.
హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి

'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి

సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా
'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని కితాబిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతకు అభినందనలు తెలిపారు.
'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8-9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. అందరి సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. 'తెలంగాణ భవిష్యత్తుకు ఈ డాక్యుమెంట్ ఒక దిక్సూచి. డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని రంగాల మేధావుల సలహాలు తీసుకున్నాం. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని చెప్పారు.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

మొదటిపేజీ తరువాయి

ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడుగు వేస్తున్నట్టు తెలిపారు.

## సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మ ృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దురెటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

మొదటిపేజీ తరువాయి

మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

## సినీ పరిశ్రమలకు అండదండలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని
అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400
ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్ ) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది.

## తోచినట్టుగా అందరి రాతను బ్రహ్మ రాస్తే

# నచ్చినట్టు గా తన తలరాతని తానే రాసుకుంది

## » శ్రీమతి ఆశా కందారా




**పతి, కరపత్రం ప్రతినిధి భూపాలపల్లి**

» ఇది పాత కథ..నిత్య నూతన కథ.
సఫాయి వృత్తి నుండి డిప్యూటీ కలెక్టర్ గా ఎదిగిన ఒక అసామాన్యురాలి కథ..
రాజస్థాన్ కు చెందిన ఆశా కందారా కథ

నేను చదువుకుంటానమ్మా!..
నేను ఇప్పట్లో పెళ్ళి చేసుకోనని నాన్నకు చెప్పు, పదే కదా అయ్యింది చదువుకుంటాను.. అంది ఆ అమ్మాయి ఆశా కందారా తన తల్లితో.

**» నాన్న సంగతి నీకు తెలుసు కదా! అని ఆ అమ్మాయికి 1997 లో బలవంతంగా పెళ్ళి చేసారు**

కాలచక్రం ముందుకు కదిలింది..
ఇద్దరు పిల్లలకు తల్లి అయింది. భర్తకు మొహం మొత్తింది. గృహ హింసకు గురై పుట్టింటికి చేరింది.

ఏ ఆసరా లేని ఆమె ఆ ఇంటా ఈ ఇంటా పాచిపనులు చేసింది. చదువుపై తరగని ఆసక్తితో చదివి ప్రైవేటుగా డిగ్రీ పాసైంది.

**» 2016 లో జోధ్ పూర్ మునిసిపల్ కార్పొరేషన్ లో పరీక్ష వ్రాసి కాంట్రాక్ట్ పద్ధతిలో స్వీపర్ గా చేరింది ౹**

» వృత్తిని దైవంగా భావించింది చేసే ఉద్యోగాన్ని ప్రసాదంలా భావించి మంచి ఉద్యోగిగా అందరి మన్ననలు పొందింది.

**» ఎవరైనా పై ఆఫీసర్లు ఇన్స్ పెక్షన్ కి వచ్చినప్పుడు , ఆఫీసులోని అధికారులంతా వారికి సెల్యూట్ కొట్టడం ముచ్చటేసింది.**

**ఆ ముచ్చట లక్ష్యంగా మారింది.
చేస్తే ఇలాంటి ఉద్యోగమే చెయ్యాలనే ఆలోచన ఆమెకు మొదటిసారిగా కలిగింది**

రాజస్థాన్ స్టేట్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఎక్జామ్స్ కి అప్లై చేసింది. తన ఉద్యోగం చేస్తూనే చదివి ఎక్జామ్ వ్రాసింది. రిజల్ట్ వచ్చింది. మంచి ర్యాంక్ తెచ్చుకుని డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయింది.

**» ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్ గా జాయిన్ అయింది**

గమ్మత్తేంటంటే.. తను డిప్యూటీ కలెక్టర్ గా జాయిన్ కావడానికి నాలుగు రోజుల ముందే స్వీపర్ గా ఆమె ఉద్యోగం రెగ్యులర్ అయింది.

**» ఆమె ఎవరో కాదు. ఆమె పేరు - ఆశా కందారా**

కష్టం వచ్చిందని కృంగి పోలేదు. తన తల వ్రాతను తానే మార్చుకోవాలనుకుంది. విధిని






ఓడించింది.
కష్టాల కడలిలో ఓర్పు, పట్టుదల, సహనం అనే త్రిశూల వ్యూహంతో గమ్యం చేరింది.
ఆశా కందారా ఎందరో ఆడపిల్లలకు స్ఫూర్తిగా నిలిచింది. ఆడపిల్లలకు మాత్రమే కాదు, మగవారికి కూడా ఆమె ఒక స్ఫూర్తిగా నిలిచింది.
ఆమె కష్టాలకు కృంగిపోలేదు.

జీవితంలో ఎదురయ్యే అవరోధాలకు ఆమె తలవంచలేదు.

**» జీవితమంటే పోరాటమని. ఆ పోరాటంలోనే విజయం దాగుందని ఆమె చాటింది**

తాత్కాలిక సవాళ్లను దాటడమే జీవితమని ఆషా కందారా నిరూపించింది.

**» కోట బలహీనమైతే శత్రువు జయిస్తాడు.
మనస్సు బలహీనమైతే కష్టాలు జయిస్తాయి .**

ఎన్ని కష్టాలు సవాళ్లు ఎదురైనా అలుపెరుగని కృషి తో సాగిపోవాలని ఆశా కందారా నిరూపించింది.
ఇటువంటి వారే సమాజానికి ఆదర్శం.వీరే చరిత్ర నిర్మాతలు.
తన సుఖాల త్యాగంతో గౌరవనీయమైన స్థానంలో నిలిచిన ఆశా కందారా కు గౌరవ వందనాలు.
ఉన్నతంగా ఎదిగిన ఆమె కు సహజ శత్రువులు కూడా మొదలయ్యారు.ఆమె లంచగొండిగా ముద్ర వేయడానికి కుట్రలు చేసారు.
ఇందులో నిజానిజాలేమైనా ఆమె ఎందరికో ఆదర్శం.
అన్నింటినీ దాటుకుంటూ దూసుకుపోతున్న ఆశా కందారా ఈ తరానికి స్ఫూర్తి.

## పాతికేళ్ల ప్రతీకారం..రియల్టర్ దారుణ హత్య

### - వెలుగులోకి నిజాలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటరత్నంను ఆరుగురు దుండగులు కత్తులతో పొడిచి, తుపాకీతో కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ హత్యకు పాతికేళ్ల నాటి పాతకక్షలు కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. హతుడు వెంకటరత్నం 24 ఏళ్ల క్రితం ధూల్‌పేటకు చెందిన సుధేశ్ సింగ్ అనే వ్యక్తి దగ్గర డ్రైవర్‌గా పనిచేసేవాడు. అయితే 2001లో పోలీసుల ఎన్‌కౌంటర్‌లో సుధేశ్ సింగ్ చనిపోయాడు. ఈ ఎన్‌కౌంటర్ వెనుక వెంకటరత్నం పాత్రపై ఉందని అనుమానంతో సుదేశ్ సింగ్ కుమారుడు ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం.

## లారీని ఢీకొట్టిన స్కూల్ బస్సు




### - తప్పిన ప్రమాదం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా నాగారంలో ఆగి ఉన్న లారీని డివైన్ గ్రేస్ స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూల్ బస్సులో కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉన్నారని, వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత నెలలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్?లో రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగిన ఘటనను పోలీసులు గుర్తు చేశారు.

## చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్లు చెక్‌పోస్ట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ రాములు, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నారు.

## అవినీతి నిర్మూలనలో యువత కీలక పాత్ర

### - ఎస్పీ సంకీర్త్




**పతి, కరపత్రం భూపాలపల్లి ప్రతినిధి**
భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అవినీతి నిర్మూలనలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. జిల్లాలో నిర్వహించిన అవినీతి వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి "అవినీతి నిర్మూలిద్దాం %-% దేశాన్ని అభివృద్ధి చేద్దాం" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అవినీతి పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి ఉపన్యాసాలు, సమావేశాలు, గోడ పత్రికల ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి జరిగిన సందర్భాలలో ధైర్యంగా సమాచారం అందించాలని సూచించారు. అవినీతి సంబంధిత ఫిర్యాదులను ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు తెలియజేయాలని, పారదర్శక పరిపాలన కోసం పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

## బాలుడు మిస్సింగ్

### - శవంగా కనిపించిన వైనం



**పతి, కరపత్రం భూపాలపల్లి ప్రతినిధి**
భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ధర్మారావుపేటలో ఐదేళ్ల బాలుడు రాకేష్ ఆదివారం అదృశ్యమయ్యాడు.
గ్రామంలో ఆడుకుంటుండగా ట్రాక్టర్ డ్రైవర్ గంపల శంకర్ అతన్ని ఎక్కించుకుని వెళ్ళాడు. రెండు రోజుల తర్వాత బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవర్ పై అనుమానంతో విచారించగా, బాలుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుండి పడి మరణించినట్లు తేలింది. బాలుడి మృతదేహాన్ని డంపింగ్ యార్డ్ లో పడేసి డ్రైవర్ వెళ్లిపోయాడు.పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.
డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అతి ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ ప్రమాదకరం కావచ్చు

### - నిపుణుల హెచ్చరికలు




**పతి, కరపత్రం భూపాలపల్లి ప్రతినిధి**
వాంతులు, విరేచనాలు, జ్వరం వంటి వాటితో శరీరం కోల్పోయే సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్‌లను భర్తీ చేయడానికి ఎలక్ట్రోలైట్ డ్రింక్స్, పౌడర్‌లను ఎక్కువగా తీసుకోవడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
వీటిని అతిగా వాడటం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఏర్పడి, మెదడు పనితీరుపై ప్రభావం, గుండె సమస్యలు, మూత్రపిండాలపై ఒత్తిడి వంటి తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని అంటున్నారు.
తీవ్ర శ్రమ చేస్తేనే వీటిని వాడాలని, వైద్యుల సలహా మేరకే వాడాలని సూచిస్తున్నారు.

## తెలంగాణ అమరవీరులకు

### - ఎమ్మెల్యే సంజయ్ నివాళి




**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**
డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణను ప్రకటించిన సందర్భంగా, కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చావు నోట్లో తలపెట్టారని, ఆయన ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల ధైర్యసాహసం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ సిలిండర్ లీక్

### - అగ్ని ప్రమాదం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడలో మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో లీలా కూలర్ దుకాణంలో వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించాయి. రాజేష్ (36) స్వల్పంగా గాయపడగా, కొద్దిసేపటికే సిలిండర్లు పేలిపోయాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

## రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం డిసెంబర్ 10 2025

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి వరంగల్, డిసెంబర్ 9**

వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో పాటు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆమె నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు.మాజీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాలు విడిపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా,తెలంగాణ ప్రజల కోసమే సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆశయాలను సాకారం చేసిన సోనియా అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. తెలంగాణలో ఎలాంటి తల్లీ కన్నీరు కారవద్దనే ఉద్దేశంతో సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ఆమెకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, టపాకాయలు పేల్చి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సావిత్రి కన్య ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుబ్బ నాగేంద్రరావు చేసిన సేవలు మరువలేనివి

» గుబ్బ నాగేంద్రరావు మరణం సావిత్రి కన్య పాఠశాలకు తీరని లోటు







**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 9**

అఫ్జల్ గంజ్ శ్రీ సావిత్రి కన్య ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అల్పాహారంతో పాటు మౌలిక వసతులు కల్పనకు గుబ్బ నాగేంద్రరావు చేసిన సేవలు మరువలేనివని టీ క్యాట్ అధ్యక్షులు చేగురి వెంకటరమణ, పాఠశాల అడ్వైజర్ దేవర రాజేశ్వర్, అధ్యక్షులు దడువై రాఘవేందర్ లు పేర్కొన్నారు, ఈ మేరకు మంగళవారం మహారాజ్ గంజ్ లోని శ్రీ సావిత్రి కన్య ఉన్నత పాఠశాలలో గుబ్బ నాగేంద్రరావు సంతాప సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇక్కడ చదువుతున్న పేద విద్యార్థినీలకు గుబ్బ నాగేంద్రరావు అల్పాహారంతో పాటు, షూలు, నోటు పుస్తకాలు, పాఠశాలకు కావలసిన కంప్యూటర్లు, ఉచితంగా అందించి తన ఉదారతను చాటుకున్న గొప్ప మహనీయుడు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకర విషయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుబ్బ నాగేంద్రరావు వ్యాపార రంగంలో ఏ విధంగా కష్టపడ్డారో అదే తరహాలో పేద విద్యార్థుల చదువు కోసం తాను ఎంతో కృషి చేశారన్నారు. ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం విద్యార్థులు నేటికీ జీవించుకోలేకపోతున్నారని అన్నారు. గుబ్బ నాగేంద్రరావు విద్యార్థులకు అందించే పౌష్టికమైన అల్పాహారంతో విద్యార్థులు ఎంతో సంతోషపడే వారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ రాచూరి దయానంద్, డెవలప్మెంట్ చైర్మన్ కట్ట మల్లేశం, కోశాధికారి వెంకటేశం, పాఠశాల అధ్యక్షులు దడువై రాఘవేందర్, ప్రిన్సిపాల్ శీతాలత, తమ్ముడు గుబ్బ సురేష్, కుమారులు గుబ్బ, కిరణ్, ప్రశాంత్, సభ్యులు వేణు, హరీష్, కాలే అమర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట లో ఘనంగా.. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

» జన్మదిన వేడుకల్లో పాల్గొన్న 62, 63 డివిజన్ కార్పొరేటర్లు, నేతలు



**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 9**

కాంగ్రెస్ అధినేత్రి, స్ఫూర్తిదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు కాజీపేట చౌరస్తా లో ఘనంగా జరిగాయి. మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవం పురస్కరించుకొని, ఆయా డివిజన్ నేతలు, నాయకులతో కలిసి 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ-సయ్యద్ రజాలి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో స్తిరత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం శ్రమించిన నాయకురాలు సోనియా గాంధీ అని, దేశానికి కీలక సమయాల్లో నాయకత్వం చూపి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడిన మహానుభావి" అని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమం, విద్య%-%ఆరోగ్య రంగాలలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలు ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి..

» గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
» సన్న బియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం





**కరపత్రం ప్రతినిధి బ్యూరో, డిసెంబర్ 9**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి ఊరును బాగు చేసుకుంటారో.... వేరే వాళ్లకు ఓటు వేసి ఊరును ఆగం చేసుకుంటారో ప్రజలు ఆలోచించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలంలోని పామునూర్, కోమటిగూడెం, రంగరాయగూడెం, ఇప్పగూడెం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు.

**బంజరు మాటు పూర్తి చేసి సాగు నీరు అందిస్తా....**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోలపల్లి సంపత్ రెడ్డిని గెలిపిస్తే అతి త్వరలో పామునూర్ బంజరు మాటు పూర్తి చేసి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే 3నెలల్లో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని తెలిపారు. రెండో విడతాలో 40ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

**కోమటి గూడెం, రంగరాయగూడెం గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది.....**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పనికర సోమయ్య, జులుకుంట్ల శిరీష్ రెడ్డిని గెలిపిస్తే కోమటిగూడెం, రంగరాయగూడెం గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాషాగూడెం గ్రామానికి మట్టి రోడ్డు నిర్మాణం చేయిస్తానని తెలిపారు. కోమటి గూడెం లో కాలువ పై బ్రిడ్జి నిర్మాణం చేస్తానని తెలిపారు. రెండో విడతలో కోమటిగూడెంకు 30, రంగరాయగూడెంకు 30 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. మీరు అడిగిన పనులన్నీ చేసే బాధ్యత నాదని అందుకు మీరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**ఇప్పగూడెం గ్రామ అభివృద్ధికి 2కోట్లు మంజూరు చేస్తా.....**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మందపురం రాణిని గెలిపిస్తే ఇప్పగూడెం గ్రామ అభివృద్ధికి 2కోట్ల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ గా రాణి గెలిచిన వెంటనే కోటి రూపాయలు ఇస్తానని తెలిపారు. అలాగే రెండో విడతలో 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. రాజకీయ విభేదాలు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలనేదే నా ఆలోచన అని తెలిపారు. ఇప్పటికే ఇప్పగూడెం గ్రామంలో కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసుకున్నామని, 54 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. ఇప్పగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వాళ్లను నమ్మితే 5ఏళ్ళు అవస్థలు పడతాం!



» గ్రామాల అభివృద్ధిని, నియోజకవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారు
» సిద్ధాంతాలు లేని అవకాశవాదులు
» నిజాయితీగా ఉంటాను, నిజాలే మాట్లాడుతాను
» చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం
» చిల్పూర్ మండలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది
» కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి









**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**

చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం ఉంటుందని ఎవరో మూరు?లు మాట్లాడిన మాటలు నమ్మవద్దని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని ఫతేపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొంత మంది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారని, వారి మోసపూరిత మాటలు నమ్మితే 5ఏళ్ళు అవస్థలు పడతామని అన్నారు. అధికారంలో ఉన్ననాడు ఏమి చేయని వారు ఇప్పుడు ఎం చేస్తాడని అన్నారు. కులపోడు అని కూడా చూడకుండా దళితబందుకు 2లక్షలు తీసుకున్నాడని ఆరోపించారు. ఇక్కడ ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యే గా నేనే చేయాలని జనగామ ఎమ్మెల్యే ఇక్కడ ఏమి చేయలేడని గూట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి తీస్తాడు అన్న చందంగా వాళ్ళు మాట్లాడుతున్నారని విమర్శించారు. వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. చిన్నపెండ్యాల నుండి ఫతేపూర్, గార్లగడ్డతండా వరకు 18 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు అయిందని 6నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని తెలిపారు. చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం ఉంటుందని త్వరలోనే మండల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేస్తే మల్కాపూర్ ను మండలంగా ఏర్పాటు చేయిస్తానని మాత్రమే చెప్పానని అన్నారు. కొంతమంది మూరు?లు మోసగించే మాటలు మాట్లాడుతున్నారని అలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే చెప్పుతో కొట్టండని అన్నారు. నేను నిజాయితీగా ఉంటాను, నిజాలే మాట్లాడుతానని స్పష్టం చేశారు. చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా..



» ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా..
» కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి: ఐనవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘువంశీ ఓటర్లకు విజ్ఞప్తి







**కరపత్రం ప్రతినిధి బ్యూరో, డిసెంబర్ 9**

బిఆర్ఎస్ బలపరిచిన ఐనవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా.. గడ్డం రఘువంశి గా మీ ముందుకు వచ్చానని, ఐనవోలు గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, 'కత్తెర" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఐనవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘు వంశీ ఓటర్ మహాశయులను కోరారు. మంగళవారం ఐనవోలు గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా రఘువంషి పని చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల ఇన్చార్జ్ పోలపల్లి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తాటికాయల కుమార్, కార్యదర్శి కాటబోయిన అశోక్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ తండా వెంకటయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి-రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పట్టపురం ఎల్ల గౌడ్, సీనియర్ నాయకుడు తీగల లక్ష్మణ్ గౌడ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు ప్రవీణ్, సరిత- జాన్సన్, జయమ్మ-కొమురయ్య, ఇషాక్, యాకూబ్, ప్రదీప్, రమేష్, సుజాత-కుమార్, నాగలక్ష్మి-అశోక్ నాయకులు చింత అశోక్, కొత్తూరు రాజు, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన నేతలు

**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 9**

తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ను హైదరాబాదులో 62, 63,10 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ-సయ్యద్ రజాలి, తోట వెంకన్న, నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పశ్చిమ లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న నేతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీ-పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, వివిధ డివిజన్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

